క్లుప్తంగా

నేడు సినిమా షూటింగ్

భీమదేవరపల్లి: తెలంగాణ ఆత్మని, తెలంగాణ మట్టి పరిమళపు భావోద్వేగాన్ని కథగా మలిచి వెండితెరపై ఆవిష్కరించేందుకు కుండ చిరెన్‌ కుమార్‌ పేరిట తీస్తున్న సినిమా షూటింగ్‌ ప్రారంభ కార్యక్రమం గురువారం జరుగనుంది. మండలంలోని కొప్పూర్‌ హన్మత్‌పురిలో చేయనున్నట్లు చిత్ర నిర్మాత లక్కిరెడ్డి తిరుపతిరెడ్డి తెలి పారు. షూటింగ్‌ ప్రారంభోత్సవానికి నటి జీవిత రాజశేఖర్‌ రానున్నట్లు తెలిపారు.

నాణ్యమైన విద్యుత్‌ అందించాలి

నడికూడ: రైతులకు నాణ్యమైన విద్యుత్‌ అందించాలని తెలంగాణ బీసీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వరికెల కిషన్‌రావు ఒక ప్రకటనలో డిమాండ్‌ చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 24 గంటలు ఉచిత విద్యుత్‌ ఇస్తామని చెప్పి, కనీసం 12 గంటలు కూడా ఇవ్వడం లేదు. విద్యుత్‌ కోతల వల్ల వరి, మొక్కజొన్న, మిర్చి పంట రైతులకు నష్టం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కనీసం పగటిపూట 12 గంటలైనా విద్యుత్‌ అందించాలని కోరారు.

నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

దామెర: మండల కేంద్రంలో నూతనంగా నిర్మించతలపెట్టిన గ్రామ పంచాయతీ, మహిళా సమాఖ్య భవనం నిర్మాణం కోసం గురువారం పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శంకుస్థాపన చేయనున్నట్లు బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షుడు గండు రాము బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళా సమాఖ్య సంఘాల సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

కమలాపూర్‌: మండలంలోని వంగపల్లిలో యేసు కనికర ప్రార్థనా మందిరంలో మండలంలోని పాస్టర్ల సమావేశమై మండల అగాపే పాస్టర్స్‌ ఫెలోషిప్‌ అసోసియేషన్‌ను బుధవారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా ఎ.సంసోన్‌, అధ్యక్షుడిగా ఎ.ఆనంద్‌, ఉపాధ్యక్షుడిగా ఆర్‌.రాజేశం ((ఫ్రాన్సిస్‌), కార్యదర్శిగా ఎం.యేసుదాసు, సహాయ కార్యదర్శిగా జె.నరేష్‌, కోశాధికారిగా డి.మోషే, సహాయ కోశాధికారిగా పాలు ఎన్నికయ్యారు.

సహస్ర నామ పారాయణం

ఆత్మకూరు : మండల కేంద్రంలోని శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో, గూడెప్పాడ్‌లోని హనుమాన్‌ ఆలయంలో బుధవారం భీష్మ ఏకాదశి సందర్భంగా శ్రీవిష్ణు సహస్రనామ స్తోత్రం పారాయణం సామూహికంగా నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు అరుట్ల మాధవమూర్తి, కేశవమూర్తి, సత్యనారాయణ, శివప్రసాద్‌, వాసు తదితరులు పాల్గొన్నారు.

భక్తుల మొక్కులు

ఆత్మకూరు : మండలంలోని అగ్రంపహాడ్‌ సమ్మక్క సారలమ్మ జాతరలో బుధవారం భక్తులు మినీ జాతర సందర్భంగా మొక్కులు చెల్లించుకున్నారు. పూజారులు సాంబశివరావు, సారంగపాణి, వెంకన్న ప్రత్యేక పూజలు చేశారు. ఈవో శేషగిరి భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు.

ట్రాన్స్‌ఫార్మర్‌ బిగింపు

భీమదేవరపల్లి: తరచూ విద్యుత్‌ సరఫరాలో లోవోల్టేజీ సమస్యకు ఇక అధికారులు చెక్‌ పెట్టారు. మండలంలోని కొత్తకొండ సబ్‌ స్టేషన్‌ పరిధిలోని ముస్తఫాపూర్‌, గట్లనర్సింగపూర్‌, కొత్తకొండ తదితర గ్రామాలకు విద్యుత్‌ను అందించే ట్రాన్స్‌ఫార్మర్‌ 5 ఎంవీఏ కావడంతో తరచుగా లోవోల్టేజీ సమస్య ఏర్పడుతుంది. సమస్యపై స్పందించిన ట్రాన్స్‌కో డీఈ సౌమ్య నాయక్‌ ఆదేశాల మేరకు ట్రాన్స్‌కో ములకనూర్‌ ఏడీ రాజు, రూరల్‌ ఏఈ శిరీష్‌ కుమార్‌, లైన్‌ఇన్స్‌పెక్టర్‌ తాళ్ళపల్లి సామ్యూల్‌ 5 ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌ స్థానంలో 8 ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌ను బిగించారు. దీంతో ఆయా గ్రామాలకు నాణ్యమైన విద్యుత్‌ సరఫరా కానుంది. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వ్యక్తిపై కేసు నమోదు

దామెర: ఎంపీపీపై దాడిచేసిన ఘటనలో వ్యక్తిపై కేసు నమోదైన సంఘటన మండలంలోని ల్యాదెళ్లలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్సై అనిల్‌ కుమార్‌ తెలిపిన వివరాల ప్రకారం...గ్రామానికి చెందిన సంగాల శేఖర్‌కు ఎంపీపీ కాగితాల శంకర్‌ మధ్య భూ తగాదా కొనసాగుతోంది. బుధవారం గ్రామంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఎంపీపీ దర్శనం చేసుకొని బయటికి వస్తున్నాడు. ఈ క్రమంలో శేఖర్‌ భూతగాదాను దృష్టిలో పెట్టుకొని దుర్భాషలాడుతూ రాయితో శంకర్‌పై దాడి చేయడంతో మొహంపై గాయాలయ్యాయి. ఎంపీపీ ఫిర్యాదు మేరకు శేఖర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఇద్దరికి తీవ్ర గాయాలు

భీమదేవరపల్లి: మండలంలోని ముల్కనూర్‌ సెవెన్‌ హిల్స్‌ హోటల్‌ సమీపంలో బుధవారం రాత్రి ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొట్టిన సంఘటనలో ఇద్దరికి తీవ్ర గాయలైనట్లు స్థానికులు తెలిపారు. ముల్కనూర్‌ బుడిగజంగాల కాలనీకి చెందిన పురాణం జంపయ్యతో పాటు మరో యువకుడు స్కూటీపై హుస్నాబాద్‌ వైపు నుంచి బస్టాండ్‌కు వస్తున్నారు. హన్మకొండ నుంచి హుస్నాబాద్‌కు వెళ్తున్న లారీ వీరి స్కూటిని ఢీ కొట్టడంతో జంపయ్య, మరో యువకునికి తీవ్ర గాయాలయ్యాయి. జంపయ్య పరి స్థితి విషమించడంతో వరంగల్‌ ఎంజీఎంకు తరలించారు.

విద్య, వైద్యరంగానికి ప్రభుత్వం పెద్దపీట

- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి
- రూ. 4.90 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

శాయంపేట : సీఎం కేసీఆర్‌ విద్య, వైద్య, వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ పెద్దపీట వేస్తున్నారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మండల పరిధిలోని 13 గ్రామాల్లో బుధవారం రెండు కోట్ల అరవై లక్షలతో 9 గ్రామ పంచాయతీ భవనాలకు, రూ. 50 లక్షల సీడీఎఫ్‌ నిధులతో చేపట్టనున్న గ్రావెల్‌ రోడ్డు నిర్మాణ పనులకు వరంగల్‌ జెడ్పీ చైర్‌పర్సన్‌ గండ్ర జ్యోతిలో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక చిన్న గ్రామాలను కూడా పరిపాలన సౌలభ్యం కోసం గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేశారన్నారు. ఒక్కొక్క జీపీకి ఎన్‌ఆర్‌ఈజీఎస్‌ నుంచి రూ. 20 లక్షల నిధులు మంజూరయ్యాయన్నారు. ప్రతి గ్రా మంలో పల్లె ప్రకృతి వనాలు, నర్సరీలు, శ్మశాన వాటిక, డంపింగ్‌యార్డు నిర్మాణాలు చేపట్టారు. సర్పంచ్‌లు కూడా నాలుగు నెలల్లో జీపీ భవన నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, వైస్‌ ఎంపీపీ రామ్‌శెట్టి లత లక్ష్మారెడ్డి, బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షుడు గంగుల మనోహర్‌రెడ్డి, పీఏసీఎస్‌ వైస్‌ చైర్మన్‌ దూది పాల తిరుపతిరెడ్డి, పరకాల ఏఎంసీ చైర్మన్‌ పోలపల్లి శ్రీనివాస్‌రెడ్డి, పరకాల ఏఎంసీ వైస్‌ చైర్మన్‌ మారపల్లి నందం, ఎంపీడీఓ ఆమంచ కృష్ణమూర్తి, ఏపీఓ కీర్తి అనిత, ఎంపీఓ రంజిత్‌కుమార్‌, పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి

విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని 13 గ్రామాల్లో జరిగిన పర్యటనలో విద్యార్థులను పలకరిస్తూ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తూ పర్యటించారు. కాట్రపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణానికి శిలాఫలకం ఆవిష్కరించి వెళ్తుండగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాఠశాల ముగియడంతో తిరిగి ఇళ్లకు వెళ్తుండగా వారిని ఎమ్మెల్యే ఆప్యాయంగా పలకరించి ఎలా చదువుతున్నారని కుశల ప్రశ్నలు వేశారు. పాఠశాలలో అన్ని మౌలిక వసతులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.


ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని అందిస్తున్న సాంబయ్య

శాయంపేట నుంచి ఆత్మకూరు వెళ్లే రోడ్డు అసంపూర్తిగా నిలిచిన రోడ్డును, 34 ఫీట్లతో వెంటనే పూర్తి చేయాలని తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్‌ ఇండియా జిల్లా కార్యదర్శి వంగరి సాంబయ్య ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని అందించారు.

గొర్రెల కాపరుల సమస్యలు పరిష్కరించాలి

- గొర్రెల కాపరుల విభాగం జిల్లా అధ్యక్షుడు ముష్కె వెంకటేష్‌

ఎల్కతుర్తి: గొర్రెల కాపరుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని భారతీయ జనతా గొర్రెల కాపరుల విభాగం జిల్లా అధ్యక్షుడు ముష్కె వెంకటేష్‌యాదవ్‌ ప్రభుత్వాన్ని డిమాండ్‌ చేశారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గొల్ల కురుమల జీవనోపాధికి మూలాధారం గొర్రెల పెంపకమన్నారు. గొర్రెలకు వచ్చే ఆరోగ్య సమస్యల నిమిత్తం వెంటనే నట్టల నివారణ మందు సకాలంలో పంపిణీ చేయాలన్నారు. గొర్రెలను మేపేందుకు ప్రభుత్వ స్థలాలు ఐదు నుంచి పదెకరాలు కేటాయించాలన్నారు. వేసవికాలం సమీపిస్తున్న సందర్భంగా తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు మండలంలోని వివిధ గ్రామ శివార్లలో నీటి తొట్లు వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా రెండో విడుత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి సకాలంలో పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పల్లెబోయిన రాజుయాదవ్‌, మండల అధ్యక్షుడు పల్లెబోయిన విజయ్‌యాదవ్‌ పాల్గొన్నారు.


ఐనవోలు : క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న చిన్నరాజు

యాదవులు అన్నిరంగాల్లో ముందుండాలి

ఐనవోలు : యాదవులు అన్ని రంగాల్లో ముందుండాలని జీఎంపీఎస్‌ మండల ప్రధానకార్యదర్శి నల్లబెట్ట చిన్నరాజు అన్నారు. మండల కేంద్రంలో బుధవారం జీఎంపీఎస్‌ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గొర్రెలకు సీజనల్‌ వారీగా వచ్చే వ్యాధుల గురించి క్యాలెండర్‌పై ముద్రించినట్లు తెలిపారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల కో ఆర్డినేటర్‌ మజ్జిగ జైపాల్‌, అఖిల భారత యాదవ సంఘం అధ్యక్షుడు రాజారపు రాజు, సర్పంచ్‌ జన్ను కుమారస్వామి, దయాకర్‌, శ్రీనివాస్‌, చేరాలు, కుమారస్వామి, యాకయ్య, సంజీవయ్య, పరమేష్‌ పాల్గొన్నారు.

బోధనకు దూరంగా భాషా పండితులు



పరకాల: రాష్ట్ర పండిత పరిషత్‌ జేఏసీ పిలుపు మేరకు బుధవారం నుంచి భాషా పండితులు విద్యార్థులకు బోధన నిరాకరిస్తూ నిరసన ప్రారంభించారు. మండలంలోని వెల్లంపల్లి జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాల భాషా పండితులు బోధన చేపట్టకుండా నిరసన తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు బుచ్చిరెడ్డికి ఉపాధ్యాయుల బృందం సమక్షంలో వినతిపత్రం అందజేశారు. భాషా పండితుల పోస్టులు అప్‌గ్రేడ్‌ చేయకపోవడంతో వేలాది మంది ఉపాధ్యాయులు అసంతృప్తితో ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం కోర్టు అనుమతి పొంది పదోన్నతులు కల్పించాలని డిమాండ్‌ చేశారు.

ఉపాధి హామీ పెండింగ్‌ బిల్లులు చెల్లించాలి


మాట్లాడుతున్న చిలుక రాఘవులు

ధర్మసాగర్‌ : గత నాలుగు నెలలుగా ఉపాధి హామీ పథకంలో పనిచేసిన కూలీలకు పెండింగ్‌ బిల్లులను వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చిలుక రాఘవులు ప్రభుత్వాన్ని డిమాండ్‌ చేశాడు. మండలంలోని ముప్పారంలో బుధవారం వ్యవసాయ కార్మిక సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ఉపాధి హామీలో పని చేసిన కూలీలకు బిల్లులు ఇవ్వకుండా జాప్యం చేయడం సరికాదన్నారు. వెంటనే పెండింగ్‌ బిల్లులు చెల్లించాలని లేని పక్షంలో దశలవారీగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం విద్యుత్‌ వినియోగదారులపై ఏసీడీ చార్జీలను తక్షణమే రద్దు చేయాలని గురువారం సబ్‌ స్టేషన్‌ల ముందు జరిగే ధర్నాను కార్మికులు, కర్షకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపుని చ్చారు. కార్యక్రమంలో వంశీ, రాకేష్‌, సత్తమ్మ, స్వరూప, తిరుమల, రాజ్‌కుమార్‌, రమేష్‌ ,లింగయ్య, చంద్రయ్య, సరోజ, మౌనిక, లక్ష్మి, రజిత తదితరులు పాల్గొన్నారు.

స్పెల్‌ బీ పోటీల్లో రాష్ట్రస్థాయికి విద్యార్థి ఎంపిక



పరకాల : జిల్లా ఆంగ్ల ఉపాధ్యాయ సంఘం (ఎల్టా) ఆధ్వర్యంలో జరిగిన ఇంగ్లిష్‌ స్పెల్లింగ్‌ (స్పెల్‌ బీ) పోటీల్లో పరకాల జెడ్పీఎస్‌ఎస్‌ విద్యార్థి సోల్లేటి శివ ప్రసాద్‌ రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు బైరి మాధవి తెలిపారు. వరంగల్‌ నిట్‌లో జరిగిన ఇంగ్లిష్‌ స్పెల్లింగ్‌ (స్పెల్‌ బీ) పోటీలో 100 మంది విద్యార్థులకు పైగా పాల్గొనగా వారిలో శివ ప్రసాద్‌ ప్రథమ స్థానంలో నిలిచాడు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని జిల్లా అధికారులతో పాటు ఎల్టా బాధ్యులు ప్రశంసాపత్రం అందజేశారు. ప్రధానోపాధ్యాయురాలుతో పాటు ఉపాధ్యాయులు విద్యార్థిని, తల్లిదండ్రులను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.విద్యాసాగర్‌, ఎ.శ్రీనివాస్‌, డి.సదయ్య, ఎస్‌.సరళ, డి.నవత, బి.శారద, కె.పద్మ, డి.రమాదేవి, జి.శారద, డి.ధనలక్ష్మి, కమరున్నీసా, జి.సారంగపాణి, బి.జ్యోతి విద్యార్థులు పాల్గొన్నారు.

కనులపండువగా చెన్నకేశవస్వామి కల్యాణం


తాళిబొట్టు చూపుతున్న అర్చకుడు

ఆత్మకూరు : మండలంలోని నీరుకుళ్లలో బుధవారం శ్రీలక్ష్మణాచార్య దేశికుల సహిత శ్రీచెన్నకేశవ స్వామి ఆలయంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవస్వామి కల్యాణ మహోత్సవం కనులపండువగా నిర్వహించారు. నీరుకుళ్ల, పెంచికలపేట, కేశవపురం గ్రామాలకు చెందిన భక్తులు ఆరాధ్య దైవమైనటువంటి కోరిన కోరికలు తీర్చే కొండంత అండ అయినటు వంటి చెన్నకేశవస్వామికి మాఘశుద్ధ ఏకాదశి అనగా భీష్మ ఏకాదశి రోజున కల్యాణ మహోత్సవం నిర్వహించారు. ఆలయ అర్చకులు వద్దివరం వేణుగోపాలస్వామి, గోపి ఆచార్యులు కల్యాణాన్ని వేద మంత్రోచ్ఛరణల మధ్య నిర్వహించారు. కల్యాణం అనంతరం లక్కర్సు రాజశేఖర్‌-విజయ దంపతులు ఏర్పాటు చేసిన అన్నదానంను బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర హౌజింగ్‌ ఫెడరేషన్‌ మాజీ చైర్మన్‌ కడారి రఘునాథరావు, వేణుగోపాలస్వామి, ఆలయ చైర్మన్‌ జలగం భీంరామారావు, నీరుకుళ్ల, పెంచికల పేట సర్పంచ్‌లు అర్షం బలరాం, కోరె లలితా రమేష్‌, ఎంపీటీసీ వరుణ్‌గాంధీ, ఆలయ చైర్మన్‌ తాటిపర్తి మోహన్‌రావు, జిల్లా మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మానగాని శంకర్‌, పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, పావుశెట్టి శ్రీధర్‌, అంకతి రాజ్‌కుమార్‌, లొల్లాటి రాజు, ఎన్నపురెడ్డి రాజిరెడ్డి, సమ్మారావు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ గ్రామ కమిటీ ఎన్నిక

కమలాపూర్‌: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌గౌడ్‌, ఎన్‌ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు, హుజూరాబాద్‌ నియోజకవర్గ కో ఆర్డినేటర్‌ బల్మూరి వెంకట్‌ ఆదేశాల మేరకు మండలంలోని మాదన్నపేట కాంగ్రెస్‌ గ్రామ కమిటీని బుధవారం ఎన్నుకున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు గుండపు చరణ్‌పటేల్‌ తెలిపారు. గౌరవ అధ్యక్షుడిగా బండి కుమారస్వామి, అధ్యక్షుడిగా అబ్బరవేని అనిల్‌, ఉపాధ్యక్షులుగా ఎగ్గడి రాజు, కొయ్యడ భిక్షపతి, ప్రధాన కార్యదర్శిగా తంగెళ్లపల్లి జగదీశ్వర్‌, ప్రచార కార్యదర్శిగా మాచర్ల కార్తీక్‌, సంయుక్త కార్యదర్శిగా బైరేని రాజేందర్‌, యువజన కాంగ్రెస్‌ అధ్యక్షుడిగా గుండపు సురేష్‌, ఉపాధ్యక్షుడిగా త డుక తేజ, ఎస్సీ సెల్‌ అధ్యక్షుడిగా కొయ్యడ తిరుపతి ఎన్నికైనట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పోతిరెడ్డి ఓదెలు, మనీష్‌ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

నడికూడ : మండలంలోని నర్సక్కపల్లె గ్రామానికి చెందిన ఆవుల నాగమల్లు అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం వారి కుటుంబ సభ్యులను తెలంగాణ రైతు విమోచన కమిషన్‌ చైర్మన్‌ నాగుర్ల వెంకటేశ్వర్లు పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన 1వ వార్డు సభ్యురాలు కుమారుడు అనారోగ్యం బారిన పడగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట కిషన్‌ రావు.లోకాటి నగేష్‌, వాంకే రాజు, కృష్ణకాంత్‌ తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : పరకాల సీనియర్‌ ప్రాతికేయుడు అంకేశ్వరపు ఐల్లయ్య తండ్రి సమ్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్‌ చైర్మన్‌ నాగుర్ల వెంకటేశ్వర్లు మృతుడి బంధువులను బుధవారం పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట శ్యాంసుందర్‌, గణేష్‌, ప్రవీణ్‌, తదితరులు ఉన్నారు.

ఎల్కతుర్తి: మండల కేంద్రంలోని గుడెల్లి శ్రీనివాస్‌ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న బీజేపీ హుస్నాబాద్‌ నాయకుడు జన్నారపు సురేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం ఆ పార్టీ నాయకులు మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. మృతుని కుటుంబం నిరుపేద కుటుంబం కావడంతో 50 కిలోల బియ్యం అందజేశారు. పరామర్శించిన వారిలో బీజేపీ నాయకులు కడారి సురేందర్‌, గొడిశాల అర్జున్‌, దండ దేవేందర్‌రెడ్డి, గుడెల్లి రవి, గుడెల్లి నవీన్‌ ఉన్నారు.


శాయంపేట : మృతుడి కుటుంబాన్ని పరామర్శిస్తున్న నాగుర్ల వెంకటేశ్వర్లు

ప్రజాసమస్యలపై నిర్లక్ష్యం తగదు

పరకాల: ప్రజా సమస్యలను పట్టించుకోవడంలో పాలకుల నిర్లక్ష్యం తగదని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు దొగ్గెల తిరుపతి అన్నారు. బుధవారం పట్టణంలోని అమరధామం పార్క్‌లో జరిగిన ప్రజా సంఘాల నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలోని అనేక కాలనీల్లో డ్రెయినేజీ, రోడ్లు, నీటి సమస్యలు ఉన్నాయన్నారు. అదే విధంగా ఇండ్లు లేని నిరుపేదలు ఎంతో మంది ఉన్నా ప్రభుత్వం ఒక్కరికి కూడా డబుల్‌ బెడ్‌ రూం ఇండ్లు ఇవ్వక పోవడం అన్యాయమన్నారు.

ప్రజా సంఘాల సమన్వయ కమిటీ ఎన్నిక

పట్టణ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పోరాడేందుకు ప్రజా సంఘాల సమన్వయ కమిటీ కన్వీనర్‌గా బొచ్చు కల్యాణ్‌, కో కన్వీనర్‌లు మడికొండ సుధాకర్‌, గుమ్మడి కుమార్‌, మడికొండ ప్రశాంత్‌, కమిటీ సభ్యులుగా టి.సారంగపాణి, ఎం.డీ జాన్‌, ఇ.విశ్వనాథ్‌, కోడెపాక రాజమౌళిలను ఎన్నుకున్నట్లు తిరుపతి తెలిపారు.

నిజమైన విశ్వాస ఘాతకులు మీరే..

- బీజేపీ హుజూరాబాద్‌ అసెంబ్లీ కన్వీనర్‌ గౌతంరెడ్డి


మాట్లాడుతున్న గౌతంరెడ్డి

కమలాపూర్‌ : హుజూరాబాద్‌ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ విశ్వాస ఘాతకుడు కాదని, నిజమైన విశ్వాస ఘాతకులు మీరేనని బీజేపీ నియోజకవర్గ కన్వీనర్‌ మాడ గౌతంరెడ్డి ఆరోపించారు. కమలాపూర్‌లోని ఈటల నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈటల విశ్వాస ఘతకుడు అని మంత్రి కేటీఆర్‌ అనడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రధాన భూమిక పోషిస్తూ టీఆర్‌ఎస్‌ పార్టీని ముందుకు తీసుకెళ్లడానికి ఆర్థిక సాయం అందించిన ఈటలను అకారణంగా పార్టీ నుంచి బహిష్కరించిన మీరు విశ్వాసం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. గత నెల 31న అభివృద్ధి పనుల పేరుతో కమలాపూర్‌కు వచ్చిన మంత్రి కేటీఆర్‌ ఇక్కడ కొత్తగా ఎలాంటి అభివృద్ధి చేయలేదని, దీనిపై చర్చకు సిద్ధమని సవాల్‌ విసిరారు. జమ్మికుంట బహిరంగ సభలో మంత్రి కేటీఆర్‌ మాట్లాడిన తీరులోనే బీఆర్‌ఎస్‌కు తెలంగాణలో మనుగడ లేదని అర్థమైందన్నారు. సమావేశంలో నియోజకవర్గ కో కన్వీనర్‌ మాట్ల రమేష్‌, మండల అధ్యక్షుడు కట్కూరి అశోక్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి తుమ్మ శోభన్‌బాబు, నాయకులు భూపతి ప్రవీణ్‌, పెండ్యాల ప్రభాకర్‌రెడ్డి, నాసని రాజు, బండి సంపత్‌, రాజ్‌కుమార్‌, ఓదెలు, చందర్‌సింగ్‌ యాదవ్‌, సతీస్‌, కార్తీక్‌ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ‘చల్లా’ చేసిన అభివృద్ధి శూన్యం

- మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే భిక్షపతి

దామెర : పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి శూన్యమని మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి అన్నారు. బుధవారం మండలంలోని పులుకుర్తి సమీపంలోని చెన్నకేశవ స్వామి గుట్టల కొనుగోలు, డబుల్‌ రోడ్డు నిర్మాణంపై నిజనిర్ధారణం కోసం ఆ ప్రాంతంలో పర్యటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టర్‌ అవతారమెత్తిన ఎమ్మెల్యే స్వలాభం కోసం పనిచేస్తూ, ప్రజాసేవ విస్మరించాడని విమర్శించారు. వందల ఎకరాల గుట్టలను కొనుగోలు చేసి భవిష్యత్‌లో తన క్రషర్‌ నిర్వహణ కోసమే డబుల్‌ రోడ్డు నిర్మాణం చేస్తున్నట్లు వెల్లడించారు. రైతుల కోసం రోడ్డు నిర్మాణం చేస్తున్నట్లు చెబుతున్న ఎమ్మెల్యే ల్యాదెళ్ల నుంచి పరకాల వరకు డబుల్‌ రోడ్డు నిర్మించి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సవాల్‌ విసిరారు. సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురుప్రసాద్‌, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌పీ. జయంత్‌లాల్‌, జిల్లా ఉపాధ్యక్షుడు గురిజాల శ్రీరాంరెడ్డి, పరకాల కౌన్సిలర్‌ భద్రయ్య, కొత్తగూడెం మేఘనాథ్‌, మున్సిపల్‌ మాజీ చైర్మన్‌ మార్త రాజభద్రయ్య, సారంగపాణి, వెంకటస్వామి, నియోజకవర్గ కోకన్వీనర్‌ రతన్‌కుమార్‌, మండల ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్‌, కిసాన్‌మోర్చ మండల అధ్యక్షుడు రమేష్‌ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలి

దామెర: క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని ఎస్సై గైకాడి అనిల్‌కుమార్‌ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సోనబోయిన చేరాలు, రాజు ఆధ్వర్యంలో క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ క్రీడలు శారీరక వృద్ధికి దోహదం చేస్తాయని అన్నారు. ఓటమి గెలుపుకు మొదటి మెట్టుగా పరిగణించాలని సూచించారు. కార్యక్రమంలో చేరాలు, రాజ్‌కుమార్‌, నాగరాజు తదితరులు ఉన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని శ్రీరాం ఫౌండేషన్‌ చైర్మన్‌, సర్పంచ్‌ గురిజాల శ్రీరాం రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శ్రీరాం ఫౌడేషన్‌ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రికెట్‌ టోర్నమెంట్‌ను బుధవారం ప్రారంభించి,వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలని కోరారు. మొదటి బహుమతిగా రూ. 20వేలు, ద్వితీయ బహుమతిగా రూ. 10వేలు ఇవ్వనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ప్యాక్స్‌ డైరెక్టర్‌ మాదారపు రతన్‌ కుమార్‌, వార్డు సభ్యుడు రాజ్‌కుమార్‌, రమేష్‌, సమ్మక్కొమురు, రమణారెడ్డి, శ్రీను, పృధ్వీ, రాకేష్‌, నాగరాజు, వంశీ, పాల్గొన్నారు.



క్రీడాకారులకు టీ షర్టులు పంపిణీ చేస్తున్న ఎస్సై

పిల్లల ఎదుగుదలలో తల్లిదండ్రుల పాత్ర కీలకం


సమావేశంలో మాట్లాడుతున్న దామోదర్‌

భీమదేవరపల్లి: పిల్లల మానసిక ఎదుగుదలలో తల్లిదండ్రుల పాత్ర కీలకమని చైల్డ్‌ వెల్ఫేర్‌ కమిటీ సభ్యుడు కజాంపురం దామోదర్‌ అన్నారు. మండలంలోని ముల్కనూర్‌ ఆదర్శ పాఠశాలలో తల్లిదండ్రులు, విద్యార్థులకు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మొదటి గురువులు తల్లిదండ్రులేనన్నారు. ఐదేండ్ల లోపు పిల్లల మానసిక వికాసం 80 శాతం కుటుంబ వ్యవస్థపైనే ఆధారపడి ఉంటుందన్నారు. తల్లిదండ్రుల ప్రవర్తన ఎంత ఆదర్శవంతంగా ఉంటుందో వారి పిల్లలు కూడా అదే తరహాలో ఉండేందుకు దోహదపడుతుందన్నారు. కుటుంబాల్లో అల్లర్లు, గొడవలు జరిగితే ఆ ప్రభావం పిల్లలపై పడుతుందన్నారు. తద్వారా పిల్లల్లో ప్రేమ, ఆప్యాయత తగ్గిపోతుందన్నారు. చైల్డ్‌ ప్రొటెక్షన్‌ ఆఫీసర్‌ ప్రవీణ్‌ మాట్లాడుతూ ఆపదలో ఉన్న బాలబాలికల సంరక్షణ, తక్షణ పునరావాస చర్యల కోసం 1098 ఉచిత టోల్‌ ఫ్రీ నంబ ర్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌ బండి కుమార్‌, చైల్డ్‌ లైన్‌ టీం మెంబర్‌ రవి కృష్ణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

అంధత్వరహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కృషి

- ఎంపీపీ మేకల స్వప్న

ఎల్కతుర్తి : అంధత్వ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు సీఎం కేసీఆర్‌ ప్రవేశపెట్టిన కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆశా వర్కర్లు, ఏఎన్‌ఎంలు శాయాశక్తులా కృషి చేయాలని స్థానిక ఎంపీపీ మేకల స్వప్న అన్నారు. బుధవారం మండలంలోని కేశవాపూర్‌లో నిర్వహించిన కంటివెలుగు కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన రెండోవిడత కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. వందరోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైద్యాధికారి ఎండీ హేక్తేదార్‌ హైమద్‌, సూపర్‌వైజర్‌ జునేదీ, సర్పంచ్‌ ఈర క్రిష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.


ఎల్కతుర్తి: కేశవాపూర్‌లో కంటిపరీక్షలు చేయించుకుంటున్న ఎంపీపీ స్వప్న

కంటి వెలుగు నిరుపేదలకు వరం

శాయంపేట : తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం నిరుపేదలకు వరమని సర్పంచ్‌ గజ్జెల లావణ్యరాజు అన్నారు. మండలంలోని రాజపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని బుధవారం ఆమె పాల్గొని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ అజ్మీర ఉమా రఘుసింగ్‌, పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్‌ సాయికృష్ణ, సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.